జిల్లాకేంద్రంలో హోలీ వేడుకల్లో పాల్గొన్న యువతులు

కమ్మర్‌పల్లి మండలం హాసాకొత్తూర్‌లో గ్రామస్తులు

నవీపేటలో హోలీ ఆడుతున్న యువకులు

బోధన్ మండలంలోని రాజీవ్‌నగర్ తండాలో హోలీ ఆడుతున్న యువకులు

బోధన్‌లోని రాధాకృష్ణ మందిరం వద్ద హోలీ వేడుకలు

జిల్లాకేంద్రంలో రంగు పూసుకుంటున్న మహిళలు

నగరంలో నృత్యం చేస్తున్న మహిళలు

ఊరూరా రంగుల పండుగ

జిల్లావ్యాప్తంగా రంగుల పండుగను సోమవారం సంతోషంగా జరుపుకొన్నారు. చిన్నాపెద్ద తేడా లేకుండా హోలీ వేడుకల్లో పాల్గొని రంగులు చల్లుకొని పండుగ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. చిన్నారులు కాలనీల్లో సందడి చేశారు. యువత డీజేలు ఏర్పాటు చేసుకొని నృత్యాలు చేశారు. బైక్ ర్యాలీలు నిర్వహించి సందడి చేశారు.
– నమస్తే తెలంగాణ యంత్రాంగం, మార్చి 25

నగరంలో హోలీ వేడుకల్లో పాల్గొన్న బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు

నగరంలోని సూర్యనగర్‌లో చిన్నారుల సందడి

రెంజల్ మండలం తాడ్‌బిలోలి గ్రామంలో ..

భీమ్‌గల్‌లో హోలీ ఆడుతున్న యువకులు

తెలంగాణ యూనివర్సిటీలో..

మాక్లూర్ మండలం మానిక్‌బండార్‌లో..

ఏర్గట్ల మండలం బట్టాపూర్‌లో ..

కోటగిరిలో హోలీ వేడుకల్లో పాల్గొన్న మహిళలు

రుద్రూర్‌లో హోలీ వేడుకల్లో పాల్గొన్న యువకులు

ధర్పల్లి మండలం దుబ్బాకలో..

బీఆర్ఎస్ నాయకుడి స్వచ్ఛంద సేవ


గుంతలు పూడ్చివేయిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు రమేశ్

మాక్లూర్, మార్చి25: మండలంలోని కల్లడి గ్రామంలో బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు సోంతే రమేశ్ స్వచ్ఛందంగా గ్రామంలోని 2వ వార్డులో ఏర్పడిన గుంతలను సోమవారం మొరం పోసి పూడ్చివేశారు. వార్డులో రాకపోకలకు ప్రజలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని గమనించిన ఆయన రూ.5వేలు ఖర్చుపెట్టి 5ట్రాక్టర్ల మొరంతో గుంతలను పూడ్చివేయించారు. గ్రామస్తులు ఆయనను అభినందించారు.

లాస్య హత్య నిందితులను పట్టుకోవాలి

మాట్లాడుతున్న ఐద్వా ఆర్మూర్ పట్టణ అధ్యక్షురాలు అరుణ

ఆర్మూర్‌టౌన్, మార్చి 25: ఆర్మూర్ పట్టణంలో సంతోష్ నగర్‌కు చెందిన లాస్య దుండగుల చేతిలో ఇటీవల హత్యకు గురికాగా బాధిత కుటుంబాన్ని ఐద్వా ఆర్మూర్ పట్టణ అధ్యక్షురాలు అరుణ సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిందితుడు ఘటనాస్థలంలోనే కత్తి, ఫోన్‌ను వదిలివెళ్లినా పట్టుకోవడంలో పోలీసులు విఫలమయ్యారని మండిపడ్డారు. నిందితులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే లాస్య కుటుంబానికి న్యాయం జరిగే వరకు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఆమెవెంట జ్యోతి, స్వప్న తదితరులు ఉన్నారు.

సొసైటీకి సేవలందించిన ఎమ్మెల్యేపై విమర్శలా?

- నేను తప్పు చేసినట్లు నిరూపించకపోతే ముక్కు భూమికి రాస్తారా ?
- కాంగ్రెస్ నాయకులకు కోనసముందర్ పీఏసీఎస్ చైర్మన్ సవాల్

మాట్లాడుతున్న కోనసముందర్ సొసైటీ చైర్మన్ సామ బాపురెడ్డి

కమ్మర్‌పల్లి, మార్చి 25: రైతుల మేలు కోసం పీఏసీఎస్‌లకు ఎన్నో సేవలందించిన బాల్కొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డిపై విమర్శలు చేయడం సమంజసమేనా అని కోనసముందర్ పీఏసీఎస్ చైర్మన్ సామ బాపురెడ్డి ప్రశ్నించారు. సోమవారం ఆయన కోనసముందర్ పీఏసీఎస్‌లో విలేకరులతో మాట్లాడారు. మంత్రిగా వేముల ప్రశాంత్‌రెడ్డి సొసైటీలు, రైతులకు వెల కట్టలేని సేవలందించారన్నారు. ఆయనపై విమర్శలు చేయడం సమంజసమేనా అని కాంగ్రెస్ నాయకులు ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. ప్రశాంత్‌రెడ్డిపై తమ స్థాయిని మరిచి కాంగ్రెస్ నాయకులు విమర్శలు చేయడం మంచిది కాదన్నారు. కాంగ్రెస్ నాయకులు ముందుగా రైతులకు యాసంగి వడ్లకు రూ.500 బోనస్ ఇప్పించాలన్నారు. రూ.15,000 రైతుబంధు ఇస్తామన్న సీఎం రేవంత్‌రెడ్డి మాటలు ఏమయ్యాయని ప్రశ్నించారు. కోనసముందర్ సొసైటీలో 20 యాసంగి వడ్ల కుప్పలు సిద్ధంగా ఉన్నాయని, వాటికి బోనస్ ఎప్పుడు ఇస్తారో, కాంటలు ఎప్పుడూ పెట్టిస్తారో కాంగ్రెస్ నాయకులు చెప్పాలని డిమాండ్ చేశారు. తాను సొసైటీలో రూ.80లక్షల అక్రమాలకు పాల్పడినట్లు కాంగ్రెస్ నాయకులు చేసిన ఆరోపణలను ఖండించారు. వారు చేసిన ఆరోపణలు నిరూపించకపోతే ముక్కు భూమికి రాకుతారా అని సవాల్ విసిరారు. నిరూపిస్తే తాను ముక్కు భూమికి నేలకు రాయడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. రైతులను రెచ్చగొట్టి రాజకీయం చేయడం మానుకోవాలని హితవు పలికారు. అధికారం ఎల్లప్పుడూ శాశ్వతం కాదని గుర్తుంచుకోవాలని సూచించారు. సమావేశంలో వైస్ ఎంపీపీ కాలేరు శేఖర్, మాజీ వైస్‌చైర్మన్ నవీన్‌యాదవ్ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

విరాళం అందజేస్తున్న చిల్క సుదర్శన్

ముప్కాల్, మార్చి 25: మండల కేంద్రానికి చెందిన చిల్క సుదర్శన్ అమ్మవారి మందిరం శుక్రవారం దేవి ఆలయ నిర్మాణం కోసం తనవంతుగా రూ.25 వేల విరాళం అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు కంచు విజయ్ మాట్లాడుతూ.. ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు రావాలని కోరారు. దాత చిల్క సుదర్శన్ కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కంచు విజయ్, కంచు గంగాధర్, విరాళ దాత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఆర్మూర్ పట్టణంలోని జంబి హనుమాన్ ఆలయంలో ఉన్న అయ్యప్ప స్వామి ఆలయంలో సోమవారం అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలు నిర్వహించారు. గురుస్వామి నగేశ్ శర్మ ఆలయంలో పూజలు నిర్వహించారు. వివిధ పూజలు నిర్వహించారు. భక్తులు పాల్గొన్నారు.
– ఆర్మూర్‌టౌన్, మార్చి25

ఇండియా ఓపెన్ అథ్లెటిక్స్ మేనేజర్‌గా సంజీవయ్య

వేల్పూర్, మార్చి 25: కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూర్‌లో రెండు రోజుల పాటు నిర్వహించనున్న 6వ ఇండియా ఓపెన్ అథ్లెటిక్స్ పోటీలకు తెలంగాణ టీమ్ మేనేజర్‌గా తలారి సంజీవయ్య ఎన్నికయ్యారు. మండలంలోని జాన్కంపేట్ గ్రామానికి చెందిన సంజీవయ్య సికింద్రాబాద్ రైలు నిలయంలో సీనియర్ సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఈనెల 25, 26 తేదీల్లో నిర్వహించనున్న మహిళలు, పురుషుల టీమ్‌తో సంజీవయ్య బయల్దేరినట్లు ఆయన స్నేహితుడు ఎల్ఎఫ్ఎల్ హెడ్మాస్టర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంగం అశోక్ తెలిపారు. ఇండియా టీమ్‌తోపాటు ఇతర దేశాల క్రీడాకారులు పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు.

బస్సు కింద పడి వృద్ధురాలికి గాయాలు

నవీపేట, మార్చి25: మండల కేంద్రంలోని బస్టాండ్‌లో సోమవారం ఆర్టీసీ బస్సు ఎక్కే క్రమంలో బస్సు కింద పడి ఓ వృద్ధురాలు గాయాలపాలైంది. ఎస్సై యాదగిరిగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. నవీపేటకు చెందిన గంగామణి బాసర వెళ్లేందుకు స్థానిక బస్టాండ్‌కు వచ్చింది. నిజామాబాద్–2 డిపోనకు చెందిన ఆర్టీసీ బస్సు నిజామాబాద్ నుంచి బాసర వైపు వెళ్తున్నది. ఈ బస్సులోకి ఎక్కే క్రమంలో వృద్ధురాలు జారి ముందు చక్రం కింద పడింది. దీంతో ఎడమ కాలు నుజ్జునుజ్జు అయ్యింది. గాయపడిన వృద్ధురాలిని చికిత్స నిమిత్తం హైదరాబాద్ నిమ్స్ దవాఖానకు తరలించారు. వృద్ధురాలి మనువడు కిశోర్‌గౌడ్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

ఇందల్వాయి, మార్చి 25 : మండల కేంద్రంలోని పెద్దచెరువులో గుర్తు తెలియని మృతదేహం లభ్యమైందని ఎస్సై మనోజ్ సోమవారం తెలిపారు. పెద్దచెరువులో మృతదేహం తేలడంతో సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా దవాఖానకు తరలించారు. మృతుడి వయస్సు 35–40 సంవత్సరాలలోపు ఉంటుందని తెలిపారు.

డివైడర్‌ను ఢీకొని లోయలో పడ్డ కారు

- చెలరేగిన మంటలు
- ముగ్గురికి తీవ్రగాయాలు

ప్రమాదంలో కాలిపోయిన కారు

నిజాంసాగర్, మార్చి 25: మండలంలోని నర్సింగ్‌రావుపల్లి చౌరస్తా సమీపంలో జాతీయ రహదారిపై సోమవారం ఉదయం జరిగిన ఘోర ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలైనట్లు ఎస్సై సుధాకర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ నుంచి ముగ్గురు వ్యక్తులు తమ వ్యాపార పనుల నిమిత్తం మహారాష్ట్రకు బయల్దేరారు. ఈక్రమంలో వీరి కారు నిజాంసాగర్ మండలంలోని నర్సింగ్‌రావుపల్లి చౌరస్తా వద్ద అతివేగంగా వచ్చి డివైడర్‌ను ఢీకొన్నది. దీంతో ఎగిరి రోడ్డు కింద ఉన్న గుంతలో పడింది. అందులో ఉన్న ముగ్గురు వ్యక్తులు తీవ్రగాయాలతో బయటికి వచ్చారు. ఇంతలోనే కారులో మంటలు చెలరేగాయి. గమనించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. వారు మంటలను ఆర్పివేశారు. అప్పటికే కారు పూర్తిగా దగ్ధమైంది. క్షతగాత్రులను సంగారెడ్డి జిల్లా జోగిపేట దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

వినాయక్‌నగర్, మార్చి 25 : గుర్తుతెలియని మహిళ జిల్లా ప్రభుత్వ దవాఖానలో సోమవారం మృతి చెందినట్లు వన్‌టౌన్ ఎస్‌హెచ్‌వో విజయ్‌బాబు తెలిపారు. నగరంలోని మిర్చి కంపౌండ్ ఏరియాలో భిక్షాటన చేసుకునే ఓ మహిళ.. ఈ నెల 17వ తేదీన అనారోగ్యంతో కింద పడింది. స్థానికులు ఆమెను చికిత్స కోసం ప్రభుత్వ దవాఖానకు తరలించగా.. చికిత్స పొందుతూ మృతిచెందింది. మహిళ వయస్సు సుమరు 65 సంవత్సరాలు ఉంటుందని, వివరాలు తెలియరాలేదని పేర్కొన్నారు. సంబంధీకులు వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో లేదా 87126 59837, 87126 59714 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

'ఉపాధి' పనిదినాలు పెంచాలి

మోస్రా (చందూర్), మార్చి 25 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ కూలీలకు పని దినాలు పెంచాలని, రోజూ కూలి రూ.600 ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పెద్ది వెంకట్‌రాములు డిమాండ్ చేశారు. మోస్రా మండలంలోని గోపూర్‌లో కార్మిక సంఘ సభ్యత్వం, మాస్ క్యాంపెయిన్‌ను సోమవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధి హామీ పనుల వద్ద కనీస వసతులు కల్పించాలని కోరారు.

నేడు బీఆర్ఎస్ సన్నాహక సమావేశం

కోటగిరి, మార్చి 25 : బాన్సువాడ నియోజకవర్గస్థాయి బీఆర్ఎస్ సన్నాహక సమావేశాన్ని నేడు (మంగళవారం) 26న బాన్సువాడలో నిర్వహించనున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు ఎజాజ్‌ఖాన్, జడ్పీటీసీ సభ్యుడు శంకర్‌పటేల్, సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు పత్తి లక్ష్మణ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బాన్సువాడ పట్టణ శివారులోని ఎస్ఎంబీ ఫంక్షన్ హాలులో ఉదయం 10 గంటలకు సమావేశం ఉంటుందని తెలిపారు. సమావేశానికి మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, బీఆర్ఎస్ జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్ హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. ఉమ్మడి కోటగిరి మండలం నుంచి బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు.

అయ్యప్పస్వామి జన్మదిన వేడుకలు

కోటగిరి, మార్చి 25 : హరిహర సుతుడు అయ్యప్పస్వామి జన్మదిన వేడుకలను పొతంగల్, కోటగిరి, ఎక్లాస్‌పూర్‌క్యాంప్‌లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఎక్లాస్‌పూర్ క్యాంప్ సమీపంలోని గుమ్మడి ఫౌండేషన్ అనాథాశ్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో గురుస్వాములు, భక్తులు, ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

జేసీఐ -ఇందూర్ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ

స్నేహసొసైటీ విద్యార్థులతో జేసీఐ– ఇందూరు ప్రతినిధులు

కంఠేశ్వర్, మార్చి 25 : జిల్లాకేంద్రంలోని మారుతీనగర్‌లో ఉన్న స్నేహ సొసైటీ దివ్యాంగ విద్యార్థులకు జేసీఐ – ఇందుర్ ఆధ్వర్యంలో సోమవారం పండ్లు, బిస్కెట్లను పంపిణీ చేశారు. జేసీఐ –ఇందుర్ అధ్యక్షుడు మనోజ్‌కుమార్ మాట్లాడుతూ.. హోలీ పండుగ సందర్భంగా బంధన్ బ్యాంకు మేనేజర్ ప్రవీణ్ సహకారంతో విద్యార్థులకు వీటిని పంపిణీ చేసినట్లు తెలిపారు.

బెల్ట్‌షాపులు సీజ్

ఇందల్వాయి/ రుద్రూర్, మార్చి 25 : ఇందల్వాయి తండాలోని ఓ ఇంట్లో అక్రమంగా మద్యం విక్రయిస్తుండగా ఎక్సైజ్ అధికారులు పట్టుకున్నారు. మద్యం విక్రయిస్తున్నారన్న పక్కా సమాచారం మేరకు ఎక్సైజ్ సీఐ వేణుగోపాల్.. సిబ్బందితో కలిసి దాడి చేసి మద్యాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. దాడుల్లో ఎక్సైజ్ ఎస్సై శంకర్, స్థానిక పోలీస్‌స్టేషన్ ఎస్సై మనోజ్, సిబ్బంది పాల్గొన్నారు. రుద్రూర్ మండల కేంద్రంలోని అంబం ఎక్స్‌రోడ్డు సమీపంలో ఉన్న గంగాధర్ హోటల్‌పై ఆదివారం రాత్రి పోలీసులు దాడి చేసి మద్యం స్వాధీనం చేసుకున్నారు. హోటల్‌లో మద్యం విక్రయిస్తున్నారన్న సమాచారం మేరకు ఎస్సై అప్పారావు దాడి చేసి రూ.2, 277 విలువ చేసే మద్యాన్ని పట్టుకొని, కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

నేడు రైతులకు అవగాహన సదస్సు

జక్రాన్‌పల్లి, మార్చి 25 : మండలంలోని మెంట్రాజ్‌పల్లిలో ఉన్న రైతువేదికలో రైతులకు నేడు (మంగళవారం) అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయ అధికారిణి దేవిక సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ నుంచి శాస్త్రవేత్తలు సమగ్ర వ్యవసాయం, వ్యవసాయంలో డ్రోన్ల ఉపయోగంపై ఉదయం 9.30 గంటలకు అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు. మండలంలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సంక్షిప్తంగా..

- **నేడు మండల సర్వసభ్య సమావేశం** – బోధన్ రూరల్, మార్చి 25: బోధన్ మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఉదయం 11 గంటలకు బోధన్ ఎంపీపీ బుద్ధె సావిత్రీ రాజేశ్వర్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు బోధన్ ఎంపీడీవో వెంకటేశ్ జాదవ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రత్యేక అధికారులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీ, సొసైటీ చైర్మన్లు, మండల స్థాయి అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.
- **నేడు మోర్తాడ్‌లో జాతర**– మోర్తాడ్, మార్చి25: మండల కేంద్రంలో మంగళవారం వేంకటేశ్వరస్వామి జాతర నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు జేసీ గంగారెడ్డి తెలిపారు. సోమవారం సాయంత్రం స్వామివారికి పల్లకీసేవ నిర్వహించి, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులు పూజలు, మంగళవారం రాత్రి రథోత్సవం నిర్వహిస్తారు.
- **నేడు రైతులకు అవగాహన సదస్సు**– మాక్లూర్, మార్చి25: ఆర్మూర్ పట్టణంలోని రైతు వేదికలో మంగళవారం రైతులకు సమగ్ర వ్యవసాయం, డ్రోన్లతో వ్యవసాయం కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తామని ఏవో పద్మ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్ ఎం.గోవర్ధన్, ప్రధాన శాస్త్రవేత్త, (రాజేంద్రనగర్)డాక్టర్ ఎన్.రామ్‌గోపాల్‌వర్మ, (రాజేంద్రనగర్) ప్రధాన శాస్త్రవేత్తలు ఉదయం 10గంటల నుంచి 11.30 వరకు కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పిస్తారని తెలిపారు. మండలం నుంచి పెద్ద సంఖ్యలో రైతులు హాజరై సందేహాలను నివృత్తి చేసుకోవాలని ఆమె కోరారు.